# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 30 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5




### ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ...

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు

- 20 నెలల కాలంలో వెంకటగిరి ప్రాంతంలో 10 కోట్ల 40 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం
- పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీకి చర్యలు
- ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి వెంకటగిరిలో 33/11 కె.వి. సబ్ స్టేషన్, చింతపల్లిలో రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేసిన మంత్రి పొంగులేటి

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి వెంకటగిరి ప్రాంతంలో 33/11 కె.వి. సబ్ స్టేషన్, చింతపల్లి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతంలో లో 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన మిని స్టేడియం నిర్మాణ పనులు జరుగు తున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. నేడు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో 33/11 కె వి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసు కున్నామని అన్నారు. వెంకటగిరి ప్రాంతంలో 2 కోట్ల 15 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ఇందిరమ్మ కాలనీ

మిగతా 2 లో...



### జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న..

# పట్టించుకోని వైనం..

- అధ్వానంగా తల్లాడ రింగురోడ్డు రహదారి..
- మోకాలు లోతు గుంటలతో వాహనదారులు ఇక్కట్లు..

**తల్లాడ, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేనివిధంగా ఖమ్మం జిల్లాలో ప్రధాన శాఖలైన ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు సస్యశ్యామలం చేయాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా రోడ్లన్నీ అద్వానంగా మారిపోయాయి. ప్రధాన నగరాలకు కూడలిగా ఉన్న తల్లాడ రింగ్ రోడ్డు ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. వర్షాలతో పాటు స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో రింగురోడ్డు చుట్టూ ప్రమాదకరంగా మోకాల్లోతు గుంటలు పడ్డాయి. ఈ రోడ్డులో వాహనదారులు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ఆ గుంటల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో

మిగతా 2 లో...

# ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి
- క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు క్రీడాకారులు పోటీపడాలి
- జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంలో నిర్వహించిన 3కె రన్ ను ప్రారంభించి, పాల్గొన్న జిల్లా కలెక్టర్



2 లో..

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్ పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు.ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి, సెప్టెంబర్ 2 న వార్డుల వారిగా గ్రామ పంచాయతీ తుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. 8 లక్షల 2 వేల 690 ఓటర్లకు 5 వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్,బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్, బిజెపి నుండి జి. విద్యాసాగర్ రావు, వై.రాఘవ రావు, సిపిఐ ఎం నుండి బండి రావెలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ. గోపాల్ రావు, ఎస్. రాజయ్య, భారత రాష్ట్ర సమితి నుండి బి. తిరుమల రావు,బెల్లం వేణుగోపాల్, బంక మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నుండి కె. కరుణాకర్, ఎం. లహరి,సీపీఐ నుండి ఎం. శ్రీనివాసరావు,ఎస్. నరసింహ రావు, సిపిఐ ఎంఎల్ ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న పట్టించుకోని వైనం..

(మొదటి పేజీ తరువాయి...)

వాహనదారులకు ఆ గుంతలు ఉన్నాయని తెలియక అందులో పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇంత జరుగుతున్నా మాత్రం స్థానిక అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు. గతంలో ఎన్ని సార్లు ఈ రోడ్లపై అనేక కథనాలు వచ్చినప్పటికీ పట్టించుకున్న పాపాలు పోలేదు. జిల్లాకు లక్షలాది నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ తల్లాడ అధికారులు మాత్రం ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇలాగే ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి తల్లాడ అధికారులపై చర్యలు తీసుకొని, ప్రధాన రహదారి రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## త్రివేణి లో జాతీయ క్రీడా దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక భారత మేటి హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రివేణి లో గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలుగు భాష వ్యవహారిక రూపాన్ని సంతరించుకోవడం కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యవహారిక భాష ఉద్యమ స్ఫూర్తి గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వ్యవహారిక భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వ్యవహారిక భాష ఉద్యమం కారణంగానే తెలుగు భాష యొక్క విస్తరణ పెరిగిందని విద్యార్థులకు తెలుగు భాష పట్ల మక్కువ సులభంగా నేర్చుకోగలిగిన స్థాయి అందాయని అందుకు కృషి చేసిన మహానుభావులకు నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష పట్ల ప్రేమ గౌరవం కలిగి ఉండాలని ఎన్ని ఇతర భాషలు నేర్చుకున్న మాతృభాష యొక్క స్థాయి ఎన్నడు తగ్గదని మాతృభాషలో ప్రావీణ్యం లేని వారికి ఇతర భాషల పట్ల పాండిత్యం అవ్వదని అన్నారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు

(మొదటి పేజీ తరువాయి...)



ఫేజ్ 2 వరకు కోటి 71 లక్షలతో బీటీ రొడ్డు, వెంకటగిరి ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ఖమ్మం వరకు కోటి 32 లక్షలతో మరో రోడ్డు మంజూరు చేశామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో వెంకటగిరి ప్రాంత అభివృద్ధికి 10 కోట్ల 40 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండి ఖమ్మం – వరంగల్ హై వే రోడ్డు నిర్మాణానికి, ఒక కోటి 43 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండి తిరుమలాయపాలెం – ఆరేకోడు బీటీ రోడ్డు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. చింతపల్లి గ్రామంలో 53 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మించామని మంత్రి తెలిపారు. చింతపల్లి నుంచి కాసరాజు గూడెం రహదారి సుమారు 19 కోట్ల రూపాయలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. చింతపల్లి నుండి ఆరేకోడు 2 కోట్ల 75 లక్షలతో మంజూరు చేసామని అన్నారు. చింతపల్లి గ్రామానికి దాదాపు 24 కోట్ల 74 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం మంజూరు చేశామని అన్నారు.గ్రామంలో బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్, పెండింగ్ ఉన్న రోడ్లు, పాఠశాల అభివృద్ధి పనులకు నిధులను విడతల వారిగా మంజూరు చేసి పూర్తి చేసే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు అందించే అవకాశాన్ని పరిశీలించి అర్హులకు చేరేలా చూడాలని మంత్రి రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అనంతరం 56 మందికి కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాం ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను

# క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి







**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి,జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్ చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని,క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక,మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని,ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం,ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్ చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భార త దేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయ మన్నారు. యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం,అధునాతన పరికరాలు, కోచ్ లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం, మంత్రుల సహకారంతో క్రీడాకారు లను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మెంట్ చాంపియన్ షిఫ్ పోటోలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా శుక్రవారం ఉదయం 3కె రన్ ను సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్ లు,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- నాడు బి ఆర్ ఎస్ హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను నేటి ప్రభుత్వ హయాంలో 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ
- పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆ ర్ఎస్ కార్యకర్తలు కేసు లకు భయపడరు
- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు
- పగడాల నాగరాజు.




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తె జేసీబీలతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అభివృద్ధికిఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయపడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు, లక్షకు అమ్ముకుంటున్నారని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది, వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని, అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు, దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు, మీరు కాదయ్య మేము, మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో, ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటో కాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు, మమ్మల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, పొన్నం వెంకటేశ్వర్లు, ఎర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, వంగల వెంకట్, చేతి కృష్ణ, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- కర పత్రాలు ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా ముత్తరావు



**బోనకల్, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి):** మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానేయమంటూ అమరవీరుల స్ఫూర్తితో నిత్యం యువతి, యువకుల, విద్యార్థుల, ప్రజా సమస్యలపై పోరాడే డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభలు ఆగస్టు 31న మంచికంటి భవన్ ఖమ్మంలో జరుగుతున్నాయని యువత అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ ముత్తరావు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా మహాసభల జయప్రదానికై బోనకల్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల విస్తృతంగా ప్రచారం చేస్తూ పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా గుమ్మా ముత్తరావు మాట్లాడుతూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాల అవకాశాలను కల్పించకపోవడం ఫలితంగా యువత అంత ఫెడధోరణులు పడుతుందని చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారు. సమాజంలో రోజురోజుకు గంజాయి, మద్యపానం వాడకం పెరిగిపోయిందని వాటి నిర్మూలనకై యువతను చైతన్యం చేస్తూ డి.వై.ఎఫ్.ఐ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. జిల్లా మహాసభలలో నేడు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున యువజన, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ పోరాటాలకు సిద్ధం అయ్యేందుకు జారుతున్నాయని, ఈ మహాసభలను యువతి, యువకులు, విద్యార్దులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో . రోహిత్, జి నరేష్, బంక శ్రీను, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన చీకటి రవి, రజిత దంపతులు



**తల్లాడ, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో నిమ్మగూడెం రామాలయం సమీపంలో ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులలో భాగంగా విగ్రహాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఈ శుక్రవారం ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఉపాధ్యక్షులు చీకటి రవి, రజిత దంపతులు పిటలు మీద కూర్చొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం ఊరేగింపు కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి, బెజవాడ శివ, గుమ్మా శ్రీను, ఉద్ధగిరి అనిల్, చీకటి రవి, పుచ్చకాయల గణేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మిరాకిల్ మైండ్ పాఠశాల నందు ఆటల దినోత్సవం



**సత్తుపల్లి ఆగస్టు29(ప్రజా జ్యోతి ):** పట్టణం లోని సిద్ధారం రోడ్ లో గల మిరాకిల్ మైండ్ పాఠశాలలోఆటల దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడాకారుడు మేజర్ జాన్ చంద్ జన్మదిన సందర్భంగా మరియు తెలుగు భాషా పండిత పితామహులు గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఎం రత్నాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, ఆటలు వాటి ప్రాముఖ్య తను, మరియు హాకీ క్రీడాకారులు మేజర్ జాన్ చంద్ దేశానికి అందించిన ఒలంపిక్ పథకాలు, నేటి తరానికి పూర్తిగా మరియు తెలుగు భాష కొరకు, తెలుగు సాహిత్యం కొరకు, తెలుగు అభ్యున్నత కొరకుప్రతి వెంకటరామమూర్తి చేసిన సేవలను కీర్తించి కొనియాడారు. విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## ప్రభుత్వ వైద్యాధికారుల నిర్లక్ష్యం

- డాక్టర్ రాజేష్ లాగా ఉత్తమ సేవలు అందించలేరా..?



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి గ్రామ పెద్దలకు మరియు నాయకులకు తెలియజేయునది. మన గ్రామం నేలకొండపల్లి నందు ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా నిర్లక్ష్యం ఉంది. వైద్యం చేయించుకోవడానికి వచ్చినటువంటి పేషెంట్లకు సకాలంలో వైద్యం చేయకపోగా ఒకరి మీద ఒకరు(నేను వెళ్తున్న ఇంకో డాక్టర్ చూస్తారు అక్కడికి వెళితే ఇంకో డాక్టర్ ఉన్నారు చూస్తారు అని) నెట్టుకుంటున్న, పరిస్థితి. ఇదేంటి అని ప్రశ్నిస్తే సాకులు చెప్తున్నారు. అదే మీసేవలో, అయితే మీరు కూడా సమయం వేచి ఉంచుతారు కదా ఇక్కడ ఉండలేరా, అని, మాట్లాడారుకాబట్టి దయచేసి మన గ్రామస్తులు, దీనికి, పరిష్కారం, చూపవలసిందిగా, కోరుకుంటున్నాం, దయచేసి డా.రాజేష్ సార్ లాగా చిత్తశుద్ధితో ప్రభుత్వ వైద్యాధికారులు, పనిచేయాలని, వేడుకుంటున్నాము. పనిచేసిన ప్రతి చోట ప్రజలు ప్రశంసలు పొందారు. ప్రధానంగా సత్తుపల్లి గంగారం లాంటి చోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేశారన పేరు ఉంది. నేలకొండపల్లి మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజేష్ కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ సేవను అందించడం పట్ల మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుంది.

## మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించిన మున్నూరు కాపులు, మండల ప్రముఖులు

**కారేపల్లి, ఆగస్టు 29, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మున్నూరు కాపు సంఘం మండల కోశాధికారి వాకాటి సురేష్ మాతృమూర్తి వాకాటి సుజాత సంస్మరణ సభ శుక్రవారం కారేపల్లిలోని వైఎస్ ఎన్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా మున్నూరుకాపు సంఘం మహిళ అధ్యక్షురాలు పగడాల మంజుల. ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, నాయకులు అడపా పుల్లారావు. ఏనుగుల ప్రకాష్, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావుతో పాటు సింగరేణి మండల మున్నూరుకాపు సంఘం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాలసురేష్, పొన్నం నాగమణి, పొట్లకాయల రమేష్, కేత మల్ల శ్రీనివాస్ పలువురు మున్నూరు కాపు కులస్తులు, కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీ, అడ్డగోడ ఐలయ్య, శంషుద్దీన్ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరై వాకాటి సుజాత చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళులర్పించారు.





# బెటాలియన్ లో మహా అన్నదాన కార్యక్రమము

**సత్తుపల్లి ఆగస్టు29(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ నందు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసినటి వంటి శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శుక్రవారం మహా అన్నప్రసాద కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు కమాండెంట్ యన్.పెదబాబు పాల్గొని మహా అన్న ప్రసాద కార్యక్రమమును ప్రారంభించి నారు. ఈ కార్యక్రమమునకు బెటాలియన్ సిబ్బంది మరియు అదికారులు



వారి కుటుంబ సబ్యులు మరియు పటలపు కార్యాలపు సిబ్బంది మరియు ఔట్ సోర్సింగ్, హోం గార్డ్స్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా అన్నప్రసాద కార్యక్రమమును విజయవంతం చేశారు. ఈ సంధర్భంగా కార్యక్రమమును ఉద్దేశించి ముఖ్య అతిధి అయిన కమాండెంట్ మాట్లాడుతూ అన్నీదానాలలో కల్ల, అన్నదానం గొప్పదని అటువంటి అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో జరుపుకోవటం చాలా మంచిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు దళాధిపతి ఏ. అంజయ్య మరియు సహాయ దళాధిపతులు ఎస్ శ్రీధర్, రాజా ఎస్ డి రంగారెడ్డి, మరియు ఆర్ ఐలు, ఆర్.ఎస్.ఐలు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కాలనీలో ఘనంగా గణపతి ఉత్సవాలు



**సత్తుపల్లి ఆగస్టు29(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్ కాలనీ నందు గత 3 మూడు సంవత్సరాలుగా సింగరేణి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఏర్పాటు చేస్తున్నారు. దానిలో భాగంగా ఈ సంవత్సరం జరిగిన వినాయక చవితి పండుగ కార్యక్రమంలో విగ్రహ దాత తాటిపాముల మోహన్, సంధ్యరాణి దంపతులు మరియు గణేష్ లడ్డు దాత కాటరి సంపత్ కుమార్, నిరంజని దంపతుల ను గణేష్ కమిటీ సభ్యులు సత్కరించి అభినందించారు.కాలనీ కుటుంబ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో 9 రోజులలో ప్రతిరోజు జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహిళ సోదర సోదరీమణులు , ఆడపడుచులు, కుంకుమపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.వచ్చే సోమవారం మహా అన్నదానం, గణపతి వేడుకల్లో సింగరేణి కాలనీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## శ్రీసత్య సాయివేద గోకులంలో వరిగడ్డి అందజేత

- **ఫాస్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో అందజేత.**



**తల్లాడ(వైరా), ఆగస్టు 29 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరాలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్య సాయి వేద గోకులంలో రెండు నెలలుకు సరిపడే గడ్డిని ఘాట్ సర్వీస్ కోఆర్డినేటర్ లయన్ కన్యధారి హనుమాయమ్మ దంపతులు గురువారం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వేద గోకులం ఆచార్యులు అభినందించారు. దాతలు ద్వారా గోశాలకు సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉండు ఉంద్రు శ్యాంబాబు, రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు సీత, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి లోహిత మృతికి మట్టా నివాళి



**సత్తుపల్లి ఆగస్టు29(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని పాకల గూడెం గ్రామానికి చెందిన గౌరగోపి,నాగమౌనిక కుమార్తె లోహిత ఇంటి లోపల భోజనం అనంతరం నేలపై నిద్రిస్తుండగా, అర్ధరాత్రి పాము కాటు వేయటం తో చిన్నారి మృతి చెందింది. చిన్నారి మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి మృతి తీర్చని లోటు అని,విధి వక్రీకరించి ఇలా పాపను దూరం చేయటం చాలా బాధాకరమని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, మల్లిశెట్టి శ్రీనివాసరావు, సుభాని, భాష,తనిషా, అప్పారావు,శ్రీను మల్లేశ్వరరావు,మురళి తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ గట్టు దైతమ్మ తల్లి ఆలయ నిర్మాణ ప్రథమ వార్షికోత్సవం




**కల్లూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామం శివారులో రహదారి ఆనుకుని ఉన్న శ్రీ గట్టు దైతమ్మ తల్లి ఆలయ నిర్మాణం ప్రథమ వార్షికోత్సవం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ గట్టుదైతమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తి శ్రద్ధలతో ముడుపులు మొక్కులు చెల్లించుకున్నారు దాదాపు 40 సంవత్సరాలు క్రితం చెన్నూరు గ్రామ ప్రజలు ప్రతిష్టించుకుని దాతల సహాయంతో కొద్ది కొద్దిగా ఆలయ నిర్మాణ అభివృద్ధి చేసుకొని నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు గ్రామ ప్రజలు, ఆలయ భక్త బృందం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

- **పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం-2024, నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పతకం★ పొందిన ఎం. అబ్దుల్ రహీమాన్ ఏసీపీ వైరా పి.సత్యనారాయణ ఎస్సై ఐటీ కార్ వున్నారు.అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినే మరో నలుగురు పోలీసు అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలు దక్కాయి. సేవాపతకం పొందిన బి.వెంకటరమణారావు ఏఎస్సై ,జె.వెంకటేశ్వర్లు ఏఎస్సై ,ఎన్.వెంకట రెడ్డి ఏఎస్సై ,మహోన్నత సేవ పతకం సాధించిన ఎస్.కె .సయ్యద్ హుస్సేన్ హెడ్ కానిస్టేబుల్ వున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

## మత్తు పదార్థాలు చెడు వ్యసనాలకు యువత దురంగా ఉండండి

- **పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఆరోగ్యం చాల విలువైందని చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు వేసి రేపటి తరానికి నేటి తరం యువత ఆదర్శంగా నిలుస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు కోరారు. శుక్రవారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నందు ఉదయం సీనియర్ నడక సాదకులు వాకింగ్, ఓపెన్ జిమ్ పూర్తైన అనంతరం వారు మాట్లాడుతూ. నేటి సమాజంలో కొన్ని కొన్ని సంఘటనలు హృదయ విదారకంగా వళ్ళు గగురుపొడిచేలా ఉంటున్నాయని యువత మత్తు పదార్థాలకు బానీసలై చదువులో చేసే పనిలో విచక్షణారహితంగా సంబంధం లేకుండా చిన్న చిన్న విషయాలు కొండంత గోరంత చేస్తూ రోడ్ల వెంట,వీధుల్లో, బహిరంగ ప్రదేశాల్లో,తమతమ ఇండ్లల్లో ఘర్షణలకు పాల్పడుతూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ కేసులై ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు చూడాల్సిన పరిస్థితులు చూడాల్సిన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వపు ఆహారపు అలవాట్లు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్న సందర్భాలకు భిన్నంగా నేటి తరం యువత మంచితనం మానవత్వం వారివారి కుటుంబాలపట్ల భాద్యత మరచి స్మార్ట్ ఫోన్లకు కనెక్ట్ అయి అనేక రకాల చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నవైనం కన్నతల్లి తండ్రులకు ఆవేదన కలిగిస్తోందన్నారు. అందువల్ల యువత చైతన్య వంతులు కావాలని ఆరోగ్యాలు పాడు చేసుకోకుండా చేడు అలవాట్లు మరచిపోయి నిత్యం ఆరోగ్య వ్యాయామాలు చేస్తూ భవిష్యత్తు తరాలకు నేటి తరం యువతి యువకులు ఆదర్శంగా నిలావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు,రావూరి శ్రీనివాస్,గంగారపు వీరభద్రం, పాటి శ్రీనివాస్, తాళ్లూరి సత్యనారాయణ, గోనెల రవిశంకర్,ఉపేందర్,రవి,ఊడుగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# నేడు కల్లూరు కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

- ఆసరా పింఛనుదార్ల సభ విజయవంతం చేయగలరు
- ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి పిలుపు.



**కల్లూరు ఆగస్ట్ 29 ప్రజా జ్యోతి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేడు కల్లూరు రానున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆసరా పింఛన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని, కల్లూరు కృష్ణ మార్కెట్ యార్డ్ లో జరుగు సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్లు పెంచుతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా కూడా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోనందున ఆసరా పింఛన్దారులు సెప్టెంబర్ నెలలో హైదరాబాదులో జరిగే బహిరంగ సభ విజయవంతం కొరకు కల్లూరు లో నేడు జరుగుతున్న సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని, వికలాంగుల ఆసరా పింఛన్దారులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సభకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దారెల్లి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల ఎంఆర్పీఎస్ నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, నల్లగట్ల వేణు, నల్లగట్ల కోటేశ్వరరావు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, మోదుగు రమేష్,మాతిపోగు రాము, టౌన్ అధ్యక్షులు ఆదూరు కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, కిన్నెర యాకూబ్,జొన్నలగడ్డ నవీన్, కొరకొప్పు ప్రసాద్, మల్లాది ప్రసాద్, చెరుకుమల్లి శేఖర్ ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు



**బోనకల్,ఆగస్టు 29,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు,వారు మాట్లాడుతూ సూర్య విక్రమాదిత్య ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ,ప్రజాసేవలో రాణించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మతోట జనప్రియ కుమార్,ఉపాధ్యక్షులు తాళ్లూరి గంగరాజు, యువ నాయకులు బీపీ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కుంట రామకృష్ణ,మండల క్లస్టర్ ఇన్చార్జిలు,మాజీ సర్పంచులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఘాట్ ను పరిశీలించిన మట్టా



**సత్తుపల్లి ఆగస్టు29(ప్రజా జ్యోతి ).** గణపతి నవరాత్రుల సందర్భంగా నిమజ్జన ఏర్పాటును రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బేతుపల్లి చెరువును శుక్రవారం పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం కోసం,నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తుగా చెరువును, అలుగును క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు, ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకునేందుకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని,అధికారులకు ఆదేశించారు. నిమజ్జనం చేసే గణేష్ భక్తులు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శివవేణు, దొడ్డా శ్రీనివాసరావు,అప్పారావు,సాయిలు,జయరాజు, సుభాని, శ్రీను,గ్రామస్తులు ఉన్నారు.

## నేలకొండపల్లి లో ఈరోజు తుమ్మల యుగంధర్ పర్యటన



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి మండలంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ పర్యటించారు. నేలకొండపల్లి మండల యువత ఘన స్వాగతం పలికారు. నేలకొండపల్లి మండల యువజన నాయకులు కొమ్మూరి నరేష్ శాలువా కప్పి స్వాగతం పలికారు అనంతం ఈ మధ్య కాలంలో నూతనంగా ప్రారంభించిన రుచి చికెన్ సెంటర్ షాపు నీ సందర్శించారు అనంతరం " శ్రీకర్ గార్డెన్స్ లో జరిగే పంక్షన్ హాల్ లో చెన్నరం గ్రామం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంకెన వెంకటేశ్వరరావు కుమారుడు మంకెన ఆజెయ్ భాను,పూజిత పుత్రుడు బారసాల నామకరణ వేడుకలో పాల్గొన్నారు బాబు నీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్మూరి నరేష్, సైదరావు ,ప్రసాద్, వీరు, భైంసా జగదిష్ కోమ్మినేని విజయ,గోగినేని సతీష్ ,నరసింహారావు కడియల నరేష్,పణి, ప్రసాద్,వెంకటేష్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తి చాటిన కర్నాటి అప్పిరెడ్డి

- భారీ వర్షంలో మూడు గంటల కష్టం తో రోడ్డు ప్రయాణికులకు ఊరట
- కల్లూరు మున్సిపాలిటీ ప్రజల మనసులు గెలుచుకున్న కర్నాటి అప్పిరెడ్డి

**కల్లూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీ లో ఖాన్ ఖాన్ పేట కర్నాటి అప్పిరెడ్డి రెడ్డి మెడికల్స్ అధినేత కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో, చుట్టుపక్క ప్రాంతాల్లో అప్పిరెడ్డి తెలియని వ్యక్తి లేరు అంటే అతిశయోక్తి కాదు. వైద్య రంగంలో పేదలకు, ఆపదలో వున్నవారికి ఉచిత మందులు అందించడం ఆయన జీవితంలో ఓ సాధారణ విషయం. డబ్బు సంపాదించడమే కాదు – మనిషిగా ఉండటమే ముఖ్యం అనే గుణాన్ని ఆయన జీవితం రుజువు చేస్తుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గురువారం తెల్లవారుజాము నుండి కల్లూరు పరిధిలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. ఖాన్ ఖాన్ పేట గ్రామం నాగార్జునసాగర్ కెనాల్ బ్రిడ్జిపై మట్టి, ప్లాస్టిక్ బాటిల్స్, లిక్కర్ బాటిల్స్ తో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయి బ్రిడ్జి మీద నీరు పోయే రంధ్రాలు పూడిపోయాయి. దాంతో నీరు నిలిచిపోయి ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు, చిన్న వాహనాల్లో ప్రయాణించే వారికి, పాదచారులకు ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యను గమనించిన అప్పిరెడ్డి అందరిలా నాకెందుకులే అని అక్కడ నుండి వెళ్లిపోలేదు , ఎవరో వచ్చి చేస్తారు. అధికారులు వస్తారు అని ఆలోచించకుండా తాను ఒక యువకుడిలా మూడు గంటల పాటు భారీ వర్షంలో శ్రమించి బ్రిడ్జిపై పేరుకుపోయిన మట్టి, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా తొలగించారు. దాదాపు మూడు రంధ్రాలను శుభ్రం చేయడంతో వరదనీరు కింద కాల్వలోకి సాఫీగా వెళ్లిపోయింది. ఈ సేవా కార్యక్రమంలో మోజేష్ పాస్టర్ కూడా ఆయనతో కలసి పని చేశారు.కానీ అప్పిరెడ్డి మాత్రం 'ఎవరు చేస్తారో చూద్దాం' అనే ధోరణి కాకుండా మన వంతు మనమే చేస్తే పనవుతుందని అనే స్ఫూర్తి చూపారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని తనకు సంబంధం లేని ప్రాంతం అయినప్పటికీ, స్వప్రయోజనం లేకుండా సహాయం చేయడం అరుదైన విషయం. రూపాయి లాభం కోసం కాదు – సమాజ సేవే ముఖ్యమని అప్పిరెడ్డి నిరూపించారు. వైద్యరంగంలోనే కాకుండా ప్రజల సమస్యలను గమనించి పరిష్కరించడంలో చూపిన దృక్పథం అందరికీ స్ఫూర్తిదాయకం. ఎవరో చేస్తారు" అని వేచి ఉండకుండా – మనమే ఎందుకు చేయకూడదు అనే ఆలోచన ప్రతి ఒక్కరికీ రావాలి. ఎటువంటి ఆశ లేకుండా నిజమైన సేవ చాటిన అప్పిరెడ్డి కి కల్లూరు మున్సిపాలిటీ ప్రజలు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. సమస్యలు పరిష్కరించడంలో సంబంధిత వ్యక్తులు, వ్యవస్థ వెనకబడిన సందర్భంలో, ఒక సామాన్యుడు కూడా అప్పిరెడ్డి లాంటి దృక్పథంతో దేశానికి, గ్రామానికి మేలు చేస్తే మనమే కాక మన దేశం కూడా ప్రపంచంలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది అనుటలో ఎటువంటి సందేహం లేదు . ఈ కార్యక్రమంలో బాలాజీ ఆగ్రో ఏజెన్సీ అధినేత సత్తిరెడ్డి, స్థానికంగా నివసిస్తున్న గోపాళం నాగరాజు, హనుమంతరావు, కొండా, కోటమ్మ తమవంతు సహాయ సహకారాలు అందించారు.





## అమేజాన్ కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థిని



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్ కు తమ విద్యార్థిని షేక్. పర్వీన్ తభస్సుమ్ ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. లేఆఫ్స్ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కూడా ఉద్యోగం సాధించడం తమ కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని అందుకు పర్వీన్ తభస్సుమ్ ఒక ఉదాహరణ అని తెలిపారు.కొలాబెరా డిజిటల్ సంస్థకు క్లైంట్గా ఉన్న అమేజాన్కు క్యాటలాగ్ స్పెషలిస్ట్గా తమ విద్యార్థిని ఎంపికవడం గర్వించదగ్గ విషయంగ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే ట్రైనింగ్స్ అందించడం వల్ల ఇది సాధ్యమైందని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక పర్యవేక్షణ కలిగి ఉంటామని అందువల్లనే ప్లేస్మెంట్స్ విషయంలో హైదరాబాద్కు ధీటుగా పోటీపడగలుగుతున్నామని తెలిపారు.క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ వంటి వివిధ అంశాలపై ట్రైనింగ్ అందించడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. క్యాట్లాగ్ స్పెషలిస్ట్గా తొలుత 3.50 లక్షలు వార్షిక ఆధాయంగ అందుకుంటుందని తెలిపారు. కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాల కొంత కంటే కొత్త ఉద్యోగాలు సృష్టింపబడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన పర్వీన్ తభస్సుమ్ ను కళాశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ బాలభారతి విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం



**తల్లాడ, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి ):** తల్లాడ బాలభారతి విద్యాలయంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష పై పట్టు సాధించేందుకు విద్యార్థులు తెలుగులో గేయాలను ఆలపించారు. అనంతరం బాల భారతి విద్యాలయం కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు. అన్ని భాషల కంటే తెలుగు భాష ఎంతో మధురమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో బాలభారతి విద్యాలయం డైరెక్టర్ కోటగిరి శ్రావణి, కే ఎస్ ఎం ప్రిన్సిపాల్ టి రామారావు, తెలుగు పండితులు పాల్గొన్నారు.